23-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఇప్పుడు మనుష్యుల ద్వారా లభించి ఉన్న మంత్ర-తంత్రాలు ఉపయోగపడవు, అందుకే మీరు అందరి నుండి మీ బుద్ధియోగాన్ని తొలగించి ఒక్క తండ్రిని స్మృతి చేయండి"

ప్రశ్న:- భక్తి యొక్క ఏ విషయము జ్ఞాన మార్గంలో నడవదు?

జవాబు:- భక్తిలో భగవంతుడిని కృప లేక ఆశీర్వాదాలను అడుగుతారు, జ్ఞాన మార్గంలో ఆశీర్వాదాలు లేక కృప యొక్క విషయము లేదు. ఇది చదువు, తండ్రి టీచర్ గా అయి మిమ్మల్ని చదివిస్తున్నారు. భాగ్యము యొక్క ఆధారము చదువుపై ఉంది. ఒకవేళ తండ్రి కృప చూపించినట్లయితే మొత్తం క్లాస్ అంతా పాస్ అయిపోతారు అందుకే జ్ఞాన మార్గంలో కృప లేక ఆశీర్వాదాల విషయము లేదు. ప్రతి ఒక్కరూ తమ-తమ పురుషార్థాన్ని తప్పకుండా చేయాలి.

పాట:- నేను ఒక చిన్న బాలుడిని... (మై ఏక్ నన్హా సా బచ్చా హూ...)

ఓం శాంతి. ఇది భక్తి మార్గంలో చిన్నవారు మరియు పెద్దవారి యొక్క పిలుపు ఎందుకంటే భక్తులు యజ్ఞాలు, జపాలు, తపస్య మొదలైనవి చేస్తారు, వీటి ద్వారా పరమాత్మను కలుసుకునే మార్గం లభిస్తుందని వారు భావిస్తారు, ఇది అర్థం చేయించడం జరిగింది. మళ్ళీ ఈశ్వరుడిని సర్వవ్యాపి అని అనడము, నేను కూడా వారి రూపాన్ని, నాలో కూడా భగవంతుడు ఉన్నారు, ఇలా అనడము అసత్యము కదా. వారు ఎటువంటి దుఃఖాన్ని అనుభవించరు. భగవంతుడు వేరు కదా. ఇదే మనుష్యుల యొక్క పొరపాటు, దీని కారణంగానే దుఃఖాన్ని అనుభవిస్తున్నారు. మీలో కూడా ఎవరికో అరుదుగా తండ్రి గురించి తెలుసు. మాయ ఘడియ-ఘడియ మరపింపజేస్తుంది. తండ్రి అయితే పదే-పదే చెప్తారు, స్వయాన్ని ఆత్మగా భావించండి మరియు తండ్రినైన నన్ను స్మృతి చేయండి అని మీకు శ్రీమతాన్ని ఇస్తారు. ఇది శ్రేష్ఠాతి శ్రేష్ఠమైన మతము. తండ్రి శ్రీమతము ద్వారా మనుష్యులు నరుని నుండి నారాయణునిగా, పతితుల నుండి పావనులుగా అవుతారు. ఈ సమయంలోని ఈ పతిత మనుష్యులు ఎవరైతే ఉన్నారో వారిది శ్రేష్ఠమైన మతము కాదు. ఇది భ్రష్టాచారీ అసురీ సంప్రదాయమని భగవంతుడు కూడా అన్నారు. తండ్రి అంటారు - మీ దేవీ-దేవతా ధర్మం చాలా సుఖమిచ్చేటువంటిది. మీరు ఎంతో సుఖాన్ని పొందారు, ఇది తయారై-తయారుచేయబడిన డ్రామా. అంతేకానీ భగవంతుడు ఎందుకు తయారుచేసారు అని కాదు. ఇది అనాది డ్రామా కదా. జ్ఞానము అనగా పగలు, భక్తి అనగా రాత్రి. జ్ఞానం ద్వారా ఇప్పుడు మీరు స్వర్గవాసులుగా అవుతున్నారు, భక్తి ద్వారా నరకవాసులుగా అయ్యారు. కానీ మనుష్యులు రాతిబుద్ధి కలవారిగా ఉన్న కారణంగా అర్థం చేసుకోరు. క్రోధం ఎంత ఎక్కువగా ఉంది. ఎన్ని బాంబులను తయారుచేస్తూ ఉంటారు, వినాశనం తప్పకుండా జరుగుతుందని భావిస్తారు. మరి ఇది భ్రష్టాచారీ బుద్ధి అయినట్లు కదా. కలియుగాన్ని రావణ రాజ్యమని అంటారు. రావణుడే భ్రష్టాచారులుగా తయారుచేస్తాడు. తండ్రి వచ్చి ఇప్పుడు భ్రష్టాచారాన్ని ఆపండి అని ఆజ్ఞను జారీ చేస్తారు. నంబరువన్ భ్రష్టాచారము ఒకరినొకరు పతితులుగా చేసుకోవడము. ఇది వేశ్యాలయము. కలియుగీ భారత్ ను వేశ్యాలయమని అంటారు. అందరూ విషం ద్వారా జన్మ తీసుకునేవారే. సత్యయుగాన్ని శివాలయము అని అంటారు. అది శివబాబా ద్వారా స్థాపించబడిన పవిత్రమైన భారత్. లక్ష్మీ-నారాయణులు మొదలైనవారిని సర్వగుణ సంపన్నులు, 16 కళల సంపూర్ణులు, సంపూర్ణ నిర్వికారులు... అని అంటారు. అప్పుడిక పిల్లలు ఎలా జన్మిస్తారు అన్న ప్రశ్న ఉత్పన్నమవ్వదు. పిల్లలైన మీరు యోగబలము ద్వారా విశ్వాధిపతులుగా అవ్వగలుగుతున్నప్పుడు, యోగబలము ద్వారా ఏమి జరగదు! బాబా అంటారు - మీరు యోగబలముతో శ్రీమతం అనుసారంగా స్వర్గాధిపతులుగా అవ్వగలుగుతున్నప్పుడు, అక్కడ యోగబలము ద్వారా పిల్లలు కూడా జన్మిస్తారు. బాహుబలము ద్వారా మొత్తం సృష్టిపై రాజ్యం చేయలేరు. వారిది బాహుబలము, మీది యోగబలము. మీరు సర్వశక్తివంతుడైన తండ్రితో యోగాన్ని జోడిస్తారు. సర్వశక్తివంతుడైన తండ్రి స్వయంగా అంటారు - నన్ను స్మృతి చేసినట్లయితే మీ వికర్మలు వినాశనమవుతాయి. కానీ ఇది ఎవరి బుద్ధిలోనూ నిలవదు. ఆ సమయంలో అలాగే-అలాగే అంటారు కానీ మళ్ళీ మర్చిపోతారు.

తప్పకుండా భగవంతుడు, అనంతమైన తండ్రి రాజయోగాన్ని నేర్పించి జ్ఞానంతో మనల్ని అలంకరిస్తున్నారు. అయినా కూడా బుద్ధిలో కూర్చోవడం లేదంటే వారి భాగ్యములో లేనట్లు, అందుకే పురుషార్థము చేయడం లేదు అని అంటారు. టీచర్ అయితే అందరినీ చదివిస్తారు, కొందరు బాగా చదువుతారు, కొందరు ఫెయిల్ అయిపోతారు. ఆశీర్వదించండి అని

టీచర్ ను ఏమైనా అడుగుతారా. చదువులో ఆశీర్వాదాలు, కృప మొదలైనవి నడవవు. జ్ఞాన మార్గంలోనైతే తండ్రి మీకు నమస్కరిస్తారు. కృప లేక ఆశీర్వాదాలను అడగకూడదు. తండ్రి వద్దకు కొడుకు వచ్చినట్లయితే అతను యజమానిగా అవుతాడు. తండ్రి అంటారు - ఇతడు యజమాని, ఇందులో కృప యొక్క విషయమేమీ లేదు. తండ్రి ఆస్తి పిల్లలది అవుతుంది. ఇకపోతే పిల్లలను సరిదిద్దడము, ఇది టీచర్ యొక్క పని. చదవండి అని టీచర్ అంటారు. చదవడము మీ పని. వారు ఏ కృపను చూపిస్తారు? సద్గతి మార్గం యొక్క దారిని తెలియజేయడము అనేది గురువు యొక్క బాధ్యత. ఇందులో ఆశీర్వాదాల విషయమేమీ లేదు. వీరు ఒక్కరే తండ్రి, టీచర్, గురువు. ముగ్గురినీ కృప అడగవలసిన విషయము లేదు. వివేకహీనులైన మనుష్యులకు తండ్రి కూర్చొని వివేకాన్ని ఇస్తారు. ఇదే వారు ఇచ్చే ఆశీర్వాదము. ఇకపోతే దానిపై నడవడము అనేది పిల్లల పని. శ్రీమత్ భగవానువాచ అని గాయనం చేయబడింది. వారు ఉన్నతోన్నతమైనవారు, కావున వారి మతము కూడా ఉన్నతముగా ఉంటుంది కదా. శ్రీమతం ద్వారా మీరు శ్రేష్ఠమైన దేవీ-దేవతలుగా, నంబరువారు పురుషార్థం అనుసారంగా తయారవుతున్నారు. మేము ఎన్ని మార్కులతో పాస్ అవుతాము అన్నది మీరు కూడా అర్థం చేసుకోగలరు. మేము పూర్తిగా చదువుకోలేదు అందుకే మేము ఫెయిల్ అవుతాము అని స్కూల్లో విద్యార్థులు అర్థం చేసుకోగలరు కదా. తండ్రి కూడా రిజిస్టర్ ద్వారా - వీరు ఫెయిల్ అవుతారు అని అర్థం చేసుకుంటారు. ఈ అనంతమైన తండ్రి, టీచర్, గురువు ఒక్కరే. పిల్లలు చదవడం లేదని తండ్రికీ తెలుసు, అలాగే పిల్లలకూ తెలుసు. చదవకపోతే తప్పకుండా పదవి తక్కువగా ఉంటుంది. మేము బాగా చురుకుగా చదవాలి అన్న పురుషార్థము కూడా చేయరు. ఎంత కష్టపడినా, అర్థం చేయించినా ఏమీ చేయరు. శ్రీమతంపై నడవకపోతే తక్కువ పదవిని పొందుతారు. ఎవరైతే పిల్లలుగా అవుతారో, వారు వంశములోకైతే వస్తారు. అందులో కూడా ఎన్నో పదవులు ఉంటాయి కదా. దాస-దాసీలుగా కూడా అవుతారు. చదవకపోతే, చదివించకపోతే దాస-దాసీలుగా అవుతామని పిల్లలకు తెలుసు. కానీ, వారు కూడా రాయల్ గా ఉంటారు. లక్ష్మీ-నారాయణులకు వజ్ర-వైఢూర్యాల మహళ్ళు ఉంటాయి, దాస-దాసీలు కూడా అక్కడ ఉంటారు కదా. ఆ తర్వాత నంబరువారుగా ముమ్ముందు పదవిని పొందవచ్చు. ప్రజల్లో కూడా నంబరువారుగా ఉన్నారు. భక్తి మార్గంలో మనుష్యులు ఇన్స్యూర్ చేసుకుంటారు కదా. ఈశ్వరార్థము దానం చేస్తారు. ఎవరైనా హాస్పిటల్తయారుచేయించినట్లయితే మరుసటి జన్మలో మంచి నిరోగీ శరీరము లభిస్తుంది. అల్పకాలిక ఫలమైతే లభిస్తుంది కదా. ఎవరైనా పాఠశాలను తెరిచినట్లయితే మరుసటి జన్మలో బాగా చదువుతారు. ధర్మశాలను తెరిచినట్లయితే మరుసటి జన్మలో నివసించేందుకు మంచి ఇల్లు లభిస్తుంది. కావున ఇది ఇన్స్యూర్ చేసినట్లు అవుతుంది కదా. ప్రతి ఒక్కరూ తమను తాము ఇన్స్యూర్ చేసుకుంటారు. ఇప్పుడు మీరు డైరెక్ట్ గా ఈశ్వరునికి ఇన్స్యూర్ చేసుకుంటారు. వారు చేసేది ఇన్ డైరెక్ట్, ఇక్కడ ఇది డైరెక్ట్ గా ఇన్స్యూర్ చేసుకోవడము. బాబా, ఇదంతా మీదే, మేము ట్రస్టీలము. దీనికి బదులుగా మీరు మాకు 21 జన్మల కొరకు స్వరాజ్యాన్ని ఇవ్వండి అని అంటారు. ఇది డైరెక్ట్ గా 21 జన్మల కొరకు తండ్రికి ఇన్స్యూర్ చేసుకోవడం అవుతుంది. తండ్రి అంటారు - మీ బ్యాగ్-బ్యాగేజీనంతటినీ సత్యయుగములోకి ట్రాన్స్ఫర్ చేసుకోండి. యుద్ధాలు జరిగినప్పుడు చిన్న-చిన్న రాజులు పెద్ద రాజుల వద్ద తమ ఆస్తిని ఉంచుతారు. మళ్ళీ యుద్ధం పూర్తి అయిన తర్వాత ఆ పెద్దవాళ్ళ నుండి తిరిగి తీసుకుంటారు. ఈ విషయాలకు సంబంధించి బాబాకు అనుభవం ఉంది కదా. ఈ విషయాలు తండ్రికి కూడా తెలుసు, అలాగే దాదాకు కూడా తెలుసు. మాకు బాబా నుండి దాదా ద్వారా వారసత్వం లభిస్తుందని అర్థం చేసుకోవాలి. తండ్రి చదివిస్తారు. స్వర్గ స్థాపన చేసేవారు ఆ తండ్రి, వీరు కాదు, వీరు దాదా. మొదట తప్పకుండా ఈ దాదాకు చెందినవారిగా అవ్వాల్సి ఉంటుంది. బాబా, మేము మీ వారము, మీ నుండి మేము వారసత్వాన్ని తీసుకుంటాము. మిగిలిన అన్ని వైపుల నుండి బుద్ధియోగాన్ని తొలగించడములోనే శ్రమ ఉంది.

తండ్రి అంటారు - ఇప్పుడు వేరే గురువులు మొదలైనవారి మంత్రాలేవీ ఉపయోగపడవు. ఏ మనుష్యమాత్రుల మంత్రాలు ఇప్పుడు ఉపయోగపడవు. నేను మీకు చెప్తాను - నన్ను స్మృతి చేసినట్లయితే మీకు విజయం లభిస్తుంది. మీ శిరస్సుపై పాపాల భారము ఎంతగానో ఉంది. ఇప్పుడు నన్ను స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి. ఆ తర్వాత మిమ్మల్ని స్వర్గములోకి పంపిస్తాను. మొట్టమొదట ఈ నిశ్చయము కావాలి కదా. నిశ్చయం లేకపోతే బాబా బుద్ధి తాళాన్ని కూడా తెరవరు, ధారణ కూడా జరుగదు. తండ్రికి చెందినవారిగా అయినట్లయితే వారసత్వానికి కూడా హక్కుదార్లుగా అవుతారు. ఇది బుద్ధిలో కూర్చోదు. కొందరు కొత్తవారు కూడా పాతవారికన్నా చురుకుగా ముందుకు వెళ్ళిపోతారు. తండ్రి అయితే మంచి రీతిలో అర్థం చేయిస్తారు. ఎవరు ఎంతగా చదువుతారో అంతగా సంపాదన జరుగుతుంది. ఈ ఈశ్వరీయ జ్ఞానము సంపాదనకు ఆధారము. మీరు జ్ఞానం ద్వారా విశ్వాధిపతులుగా అవుతారు. మనుష్యులకు ఈ జ్ఞానం ఏమైనా ఉందా. ఇప్పుడు నా పిల్లలైన మీరు అసురీ సాంప్రదాయస్థుల నుండి దైవీ సాంప్రదాయస్థులుగా, భ్రష్టాచారుల నుండి శ్రేష్ఠాచారులుగా అవుతున్నారు. శ్రీమతము ద్వారా తప్ప ఇంకే విధంగానూ

శ్రేష్ఠాచారులుగా అవ్వలేరు. లేకపోతే మళ్ళీ చివర్లో శిక్షలు అనుభవించి తిరిగి వెళ్తారు. ఎవరైతే ఎంతో కొంత వింటారో వారు స్వర్గములోకి వస్తారు, కానీ పూర్తిగా సాధారణ ప్రజలలోకి వస్తారు. పదవులైతే నంబరువారుగా ఉంటాయి కదా. ఆహారం కూడా లభించనటువంటి పేదవారు అక్కడ ఎవరూ ఉండరు. పేదవారు ఇక్కడ ఉన్నట్లుగా అక్కడ ఉండరు. అందరికీ సుఖము ఉంటుంది. అలాగని - సరే, ప్రజలుగా అయినా ఫర్వాలేదు అని ఈ విధంగా భావించకండి. అది బలహీనత అయినట్లు కదా. మొదట దృఢమైన నిశ్చయం కావాలి. ఇది నిరాకార భగవానువాచ. భగవంతుడు అంటారు - నాకు మానవ శరీరము లేదు. నా పేరు శివ. మిగిలిన దేవతలు లేక మనుష్యులు ఎవరైతే ఉన్నారో, వారందరి శరీరాలకు పేర్లు ఉన్నాయి, నాకు శారీరికమైన పేరు లేదు. నాకు నాదంటూ శరీరమేమీ లేదు. శరీరధారులను భగవంతుడు అని అనరు, వారిని మనుష్యులు అని అంటారు. మనుష్యులను భగవంతునిగా భావించడం ద్వారానే భారతవాసులు వివేకహీనులుగా అయిపోయారు. లేదంటే భారతవాసులు వివేకవంతులుగా ఉండేవారు. మొదట భారత్ లో వస్త్రాలు మొదలైనవి చాలా రిఫైన్ గా, బాగా తయారయ్యేవి. ఇప్పుడైతే అటువంటి వస్తువులు తయారవ్వడం సాధ్యం కాదు. కావున స్వర్గములో సైన్స్ కూడా సుఖము కొరకే ఉంటుంది. ఇక్కడ సైన్స్ సుఖము, దుఃఖము రెండింటి కొరకు ఉంది. అల్పకాలిక సుఖము లభిస్తుంది. దుఃఖమైతే అపారంగా ఉంది. మొత్తం ప్రపంచమంతా అంతమైపోతుందంటే మరి అది దుఃఖమే కదా. అందరూ ఆర్తనాదాలు చేస్తారు. అక్కడ సైన్స్ ద్వారా అంతా సుఖమే సుఖము ఉంటుంది, దుఃఖము యొక్క నామరూపాలే ఉండవు. ఎవరి భాగ్యమైతే తెరుచుకుంటుందో వారే ఇవి అర్థం చేసుకోగలరు. భాగ్యములో సుఖము లేనట్లయితే అర్థం చేసుకోలేరు. బ్యారిస్టర్లు కూడా నంబరువారుగా ఉంటారు కదా. కొందరు ఒక్కొక్క కేసుకు 10-20 వేల రూపాయలు తీసుకుంటారు. కొందరు బ్యారిస్టర్లను చూడండి, వేసుకునేందుకు కోట్ కూడా ఉండదు. ఇక్కడ కూడా అలాగే ఉన్నారు కదా, అయితే రాజులకే రాజులుగా అవుతారు, లేకపోతే పైసకు విలువజేసే ప్రజలుగా అవుతారు. కావున తండ్రి కూర్చొని పిల్లలకు అర్థం చేయిస్తారు - భారత్ యే ఈ సమయంలో అన్నింటికన్నా నిరుపేదగా ఉంది, భారత్ యే మళ్ళీ సుసంపన్నముగా అవుతుంది. దానము ఎల్లప్పుడూ పేదవారికే చేయడం జరుగుతుంది. ధనవంతులు అంతగా ఈ జ్ఞానాన్ని తీసుకోలేరు. సాధారణమైనవారు, పేదవారే ఈ జ్ఞానాన్ని తీసుకుంటారు. షావుకారులకు దానమివ్వడము, ఈ నియమము లేదు. మీరు పేదవారు కదా. మీ మమ్మా అందరికన్నా పేదవారు, మళ్ళీ వారే విశ్వ మహారాణిగా అవుతారు. డ్రామాయే ఈ విధంగా తయారుచేయబడి ఉంది. పేదవారు జ్ఞానాన్ని ఎక్కువగా తీసుకుంటారు ఎందుకంటే దుఃఖితులుగా ఉన్నారు కదా. షావుకార్లు చాలా సుఖంగా ఉన్నారు. వారంటారు - మాకు ఇక్కడే స్వర్గము ఉంది, కార్లు-బళ్ళు, ధనము మొదలైనవన్నీ ఉన్నాయి. ఎవరికైతే ధనము లేదో, నరకములో ఉన్నారో వారికి మీరు జ్ఞానమివ్వండి అని కూడా అంటారు. ఇప్పుడు మీది గాడ్ ఫాదర్లీ సర్వీస్ (ఈశ్వరీయ సేవ). మీరు భారత్ యొక్క సత్యమైన సేవాధారులు. ఆ సమాజ సేవకులు దైహికమైనవారు. మనుష్యులకు ఏదో కాస్త సుఖాన్ని ఇస్తారు. వీరైతే మొత్తం సృష్టినంతటినీ శుభ్రం చేసి పవిత్రంగా-సుఖవంతులుగా చేస్తారు. వీరు తనువు-మనస్సు-ధనముతో భారత్ యొక్క సేవను చేస్తున్నారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మీ పాత బ్యాగ్-బ్యాగేజీని 21 జన్మల కొరకు ట్రాన్స్ఫర్ చేయాలి, ఇన్ష్యూర్ చేసుకొని ట్రస్టీలుగా అయి సంభాళించాలి.

2. నిశ్చయబుద్ధి కలవారిగా అయి చదువును చదవాలి. పేదవారికి జ్ఞాన దానాన్ని ఇవ్వాలి. భారత్ను పవిత్రంగా చేసే సత్యమైన ఆత్మిక సేవను చేయాలి.

వరదానము:- తమ ప్రతి కర్మ మరియు మాట ద్వారా నడుస్తూ-తిరుగుతూ ప్రతీ ఆత్మకు శిక్షణను ఇచ్చే మాస్టర్ శిక్షక భవ

ఏ విధంగా ఈరోజుల్లో నడుస్తూ-తిరుగుతూ ఉన్న లైబ్రరీ ఉందో, అలాగే మీరు కూడా నడుస్తూ-తిరుగుతూ ఉన్న మాస్టర్ శిక్షకులు. మీ ఎదురుగా ఎల్లప్పుడూ విద్యార్థులను చూడండి, మీరు ఒంటరిగా లేరు, ఎల్లప్పుడూ విద్యార్థుల ఎదురుగా ఉన్నారు. మీరు ఎల్లప్పుడూ స్టడీ చేస్తున్నారు మరియు చేయిస్తున్నారు కూడా. యోగ్యమైన శిక్షకుడు ఎప్పుడూ కూడా విద్యార్థి ఎదురుగా నిర్లక్ష్యంగా ఉండరు, అటెన్షన్ పెడతారు. మీరు నిదురించి ఉన్నా, లేచి ఉన్నా, నడుస్తూ ఉన్నా, తింటూ ఉన్నా, ఎల్లప్పుడూ -

మేము పెద్ద కాలేజీలో కూర్చుని ఉన్నాము, విద్యార్థులు చూస్తున్నారు అని భావించండి.

స్లోగన్:- ఆత్మ నిశ్చయము ద్వారా మీ సంస్కారాలను సంపూర్ణ పావనంగా తయారుచేసుకోవడమే శ్రేష్ఠమైన యోగము.